# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నగరాల సంఘం ప్రధానకార్యదర్శి సందేశం



**బాయన అప్పారావు**

రాష్ట్ర నగరాలసంఘం ప్రధానకార్యదర్శి

గతమెంతో ఘనకీర్తి గల ఈ నగరాల సామాజికవర్గం అనాదిగా ఎంతో చరిత్రగల సామాజిక వర్గంగా చరిత్ర వుంది. కానీ నేడు వెనుకబడిన సామాజిక వర్గాలలో మరీ వెనుకబడింది. మహిమాన్వితమైన పెద్దలెందరో మన సామాజికవర్గానికి వన్నె తెచ్చారు. వారందరికీ అభినందన వందనాలు. పురాణ ఇతిహాస కాలంలో నాగరాజ వంశీకులు ప్రఖ్యాతి గాంచారు. చరిత్ర కాలంలో రాజోద్యోగులుగా, సైన్యాధిపతులుగా, రాజవైద్యులుగా, రాజకీయ దురంధరులుగా ప్రశస్తి పొందారు. ఎందరో కవులు, యోధులు, శాసనసభ్యులు, పురపాలక సంఘాధ్యక్షులు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, సర్పంచులు, డాక్టర్లు, న్యాయవాదులు, ప్రభుత్వ కార్యదర్శులు, ఇలా ఎందరెందరో మహానుభావులున్నారు. వారిని స్మరించడం, వారి అడుగు జాడలలో నడవడం, నడిపించడం మనందరి కర్తవ్యం, బాధ్యత. ముమ్ముందు మన ప్రాచీన వైభవ చరిత్రను ముందు తరాల వారికి అందించడం కూడా మన సంఘం బాధ్యతే. నగరాల సామాజిక వర్గానికి బిసిలో చేర్చడానికి సహకరించిన కీ॥శే॥ పర్వతనేని ఉపేంద్ర గారు, విజయవాడ పార్లమెంట్‌సభ్యులు శ్రీ లగడపాటి రాజగోపాల్ మరియు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రుల సహకారంతో బి.సి.ని సాధించడం జరిగింది. దీనికి పరోక్షంగా ఎంతోమంది నగరాలపెద్దలు కూడా సహకరించారు. వారందరికీ నా ధన్యవాదాలు. ముఖ్యంగా నగరాల సమాచారాన్ని నగరాల ప్రముఖుల వివరాలను వెబ్‌సైట్ ద్వారా అందరికీ తెలిసే విధంగా కృషిచేస్తున్న రాష్ట్ర నగరాల సంఘం అధ్యక్షులు బాయన వెంకట్రావుకు నా ప్రత్యేక అభినందనలు.

**బాయన అప్పారావు,** బి.ఎ., రాష్ట్ర నగరాల సంఘం ప్రధాన కార్యదర్శి, చిట్టినగర్, విజయవాడ - 9.

# ఆంధ్రప్రదేశ్ నగరాల సంఘం, విజయవాడ.

నగరాలు సామాజిక వర్గం ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా, రాజకీయంగా అభివృద్ధి చెందాలంటే మన సామాజిక వర్గాన్ని బిసిలో చేర్చకతప్పదని భావించిన నగరాల పెద్దలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నగరాల సంఘాన్ని ఏర్పాటు చేశారు. అనేకమంది నగరాల ప్రముఖులు బి.సి. కోసం విశేష కృషి చేయటం జరిగింది. బాయన వెంకటరావు గారు రాష్ట్ర నగరాల సంఘం అధ్యక్షులైన తర్వాత పెద్దల సహకారంతో తాను ముందుండి, అందరినీ కలుపుకుని తన రాజకీయ పలుకుబడిని ఉపయోగించి నగరాల సామాజిక వర్గాన్ని బిసి జాబితాలో చేర్పించడంలో విజయం సాధించారు. వెబ్‌సైట్ ద్వారా నగరాల సమాచారాన్ని అందరికీ అందించాలని చేస్తున్న వెంకటరావు ప్రయత్నం విజయవంతం కావాలని ఖండాంతరాల నగరాలు కలయికకు అది వేదిక కావాలని కాంక్షిస్తున్నాం.



**బాయన అప్పారావు**

ప్రధాన కార్యదర్శి



**తమ్మిన సూర్యజయనారాయణ**

ఉపాధ్యక్షులు



**పోతిన సాయిప్రసాద్**

కోశాధికారి



**తమ్మిన సత్యనారాయణ**

ఉపాధ్యక్షులు



**పోతిన వెంకటేశ్వరస్వామి**

కమిటీ సభ్యులు



**బాయన వెంకటరావు**

కమిటీ మెంబర్, వరల్డ్ బ్యాంక్, న్యూఢిల్లీ



**ఏనుగుల వెంకటేశ్వరరావు**

కమిటీ మెంబర్, హైదరాబాద్